## రేవంత్‌వి దమాక్‌లేని మాటలు



నర్సింహులపేట : ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పింది ఒక్కటి. ఇప్పుడు చెబుతున్నది మరొకటి. ఇదేం పద్ధతి రేవంత్‌రెడ్డి. రైతు భరోసా కింద కౌలు రైతులకు రూ. 15 వేలు, కూలీలకు రూ.12వేలు ఇస్తాన్నరు. ఇప్పుడు రైతులకు ఇస్తే, కౌలు రైతులకు లేదు. కౌలు రైతులకు ఇస్తే రైతులకు లేదంటున్నరు. రైతుకు ఏడాదికి రూ.15వేలా, ఎకరానికి రూ.15 వేలా అర్థం కావడం లేదు. కౌలు రైతుకు రైతు భరోసా ఇస్తే అసలు రైతుకు సాయం అందుతుందా? లేదా? అనేదానిపై స్పష్టత లేదు. కౌలు రైతులకు సాయం చేస్తే భూ యాజమానికి ఎలాంటి ఆర్థిక సాయం ఇవ్వమంటున్నారు. అంటే రైతులను కౌలు రైతులను మోసం చేసేందుకు కుట్రను ముందుగానే చెప్పాడు. రైతుల ఇప్పటికైనా అర్థం చేసుకోలె. 3 గంటల కరెంటు అంటున్నాడు, 10 హెచ్‌పీ మోటర్ అంటున్నాడు. రేవంత్‌రెడ్డికి వ్యవసాయంపై అవగాహన ఉందా? ఉంటే గిట్ల ఎట్ల మాట్లాడుతడు. ఆయనకు అసలు మతి ఉందా? లేదా ? రైతులతో ఆటలాడుకుందామనుకుంటే వారే తగిన బుద్ధిచెప్తారు.

*– యల్లు మధుసూదన్‌రెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్*




# ఎవరో ఒకరికేనట!

- **భూ యజమాని లేదంటే కౌలు రైతుకు రైతుబంధు ఇస్తారట**
- **ఎన్నికలకు ముందే మాట మార్చిన రేవంత్‌రెడ్డి**
- **ఒకరికి ఇస్తే ఇంకొకరికి మొండి‘చెయ్యి’**
- **ఇదీ బూటకపు కాంగ్రెస్ తీరు**
- **ఆ పార్టీ హామీలన్నింటిపైనా సందేహం!**
- **రేవంత్‌ది నోరా.. మోరా అంటూ తిట్టిపోస్తున్న రైతులు**

ములుగు/జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ) : తాము అధికారంలోకి వస్తే రైతులకు అదిచేస్తాం.. ఇది చేస్తాం అని రేవంత్‌రెడ్డి కొడుతున్నదంతా ‘డబ్బా’నేనని తేటతెల్లమైంది. నెలక్రితం ప్రకటించిన కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో రైతులకు రూ.15వేలు ఇస్తామని ఉందని, ఇప్పుడేమో పెట్టుబడి సాయం భూ యజమానికి లేదా కౌలు చేసే రైతుకు మాత్రమే ఇస్తామని రేవంత్‌రెడ్డి అంటున్నాడని.. ఇంతలోనే మాటమార్చడం ఏమిటని రైతులు, రైతుసంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు. ఆయన మాటలతో కాంగ్రెస్ చెప్పేదంతే బూటకమేనని తెలుస్తోందని విమర్శిస్తున్నారు. కౌలు రైతులకు కాకుండా భూ యజమానులకు మాత్రమే బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇస్తూ వస్తోందని, ఒక వేళ ఎవరైనా కౌలుకు తీసుకుంటే సదరు భూ యజమాని ఆ డబ్బును కౌలు రైతుకు ఇవ్వొచ్చని చెబుతోందని, ఇలా బీఆర్‌ఎస్ స్పష్టమైన నిర్ణయంతో ఉందని, మరి కాంగ్రెస్ ఏ స్టాండ్‌పై ఉంటుందని ప్రశ్నిస్తున్నారు. నిన్నటిదాకా రైతులందరికీ సాయం చేస్తామని చెప్పి ఇప్పుడు భూ యజమానులు లేదంటే కౌలురైతులు ఎవరో ఒకరికి మాత్రమే రైతుబంధు ఇస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నారు. రేవంత్ రెడ్డి మాటలన్నీ అబద్ధాలేనని ఇలా పూటకో మాట మార్చుతున్న కాంగ్రెస్‌ను ఎవరూ నమ్మరని తెగేసి చెబుతున్నారు. కాంగ్రెస్ 60ఏండ్ల పాలనలో రైతుల బతుకులు ఆగమయ్యాయని, మళ్లీ ఇప్పుడు రైతులతో రాజకీయం చేస్తే ఆ పార్టీకి పుట్టగతులుండవని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే రైతులకు కాంగ్రెస్ చేసిన నష్టం చాలని, ఇకపై ఆ పార్టీ మాయమాటలను నమ్మేది లేదని అంటున్నారు. ఎన్నికలు కాకముందే మ్యానిఫెస్టోలో ఉన్న హామీపై మాటమార్చడం కాంగ్రెస్‌కే చెల్లిందని, దీన్నిబట్టి చూస్తే ఆ పార్టీ చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతోందని దెప్పిపొడుస్తున్నారు.

## రేవంత్‌రెడ్డికి సోయి తప్పింది..

దంతాలపల్లి : రైతుబంధుపై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సోయితప్పి మాట్లాడుతున్నడు. సాధ్యంకాని హామీలను ఇస్తూ రైతులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నడు. రైతుబంధు డబ్బులు పట్టాదారుడికి కాకుండా కౌలు రైతుకు ఇస్తమని చెప్పడం సిగ్గు చేటు. రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తికైతే రైతుల కష్టాలు తెలుస్తయి. నిత్య ప్రజలను, రైతులను మోసం చేస్తూ వస్తున్న రేవంత్‌రెడ్డికి మా కష్టాలు ఎలా తెలుస్తాయి. భూమిని కౌలుకు ఇచ్చినంత మాత్రాన రైతుబంధు కౌలు రైతుకు ఇస్తామనడం ఎలా సాధ్యమవుతుందో రేవంత్‌రెడ్డి చెప్పాలి. రేవంత్‌రెడ్డి మాటలు చూస్తుంటే వారు ఇచ్చిన హామీలు బూటకమని అర్థమవుతున్నది. 3 గంటల కరెంట్, ధరణిని తీసేస్తామనడం, ఇప్పుడు రైతుబంధు భూమి యజమానికి కాకుండా కౌలురైతుకు ఇస్తామనడం వంటి హామీలు మనల్ని చేసేలా ఉన్నయి. రైతులను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి.

*నాయిని శ్రీనివాస్‌రెడ్డి, రైతు, దంతాలపల్లి*



నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

**WANTED**

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461


**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

# ‘ఉక్కు’ చట్టానికి పాతరేనా?

- **దశాబ్ద కాలంగా బయ్యారం స్టీల్‌ప్లాంట్‌పై కేంద్రప్రభుత్వం మౌనం**
- **చట్టబద్ధంగా ఆమోదం పొందినా నాణ్యమైన ఇనుము లేదని దాటవేత**
- **యువత ఆకాంక్షలపై నీళ్లు చల్లిన బీజేపీ సర్కారు**
- **ఎన్నికల వేళ నేడు మహబూబాబాద్ జిల్లాలో ప్రధాని మోదీ పర్యటన**
- **స్థానికంగా చర్చనీయమైన ఉక్కు ఫ్యాక్టరీ అంశం**
- **ఏ మొహం పెట్టుకొని జిల్లాకు వస్తున్నారని యువత ఆక్రోశం**
- **ఓట్ల ద్యాసే తప్ప, మా బతుకులు పట్టవా? అంటూ అసహనం**


ఇనుప ఖనిజం ఉన్న బయ్యారం గుట్ట

బయ్యారం, నవంబర్ 26 : తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో చట్టబద్ధంగా లభించిన హక్కు బయ్యారం ఉక్కు పరిశ్రమ. రూ.30వేల కోట్లతో సెయిల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగ పరిశ్రమను నిర్మిస్తామని బిల్లులోని ఆర్టికల్ 13లో స్పష్టంగా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్దకాలం గడిచినా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆ ఊసెత్తడం లేదు. చట్టబద్ధంగా లభించిన హక్కుకు పాతరేసింది. ఇప్పటికీ స్పష్టమైన వైఖరిని చెప్పకుండా, ఈ ప్రాంతం యువత ఆకాంక్షలపై నీళ్లు చల్లింది. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రధాని మోదీ చాలాసార్లు రాష్ట్రంలో పర్యటించారు. ఒక్కసారి కూడా రాజ్యాంగ బద్ధంగా లభించిన బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై నోరుమెదప లేదు. రెండు నెలల క్రితం (అక్టోబర్) మూడు రోజుల వ్యవధిలో రెండుసార్లు మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో పర్యటించిన మోదీ తెలంగాణలోని అనేక అంశాల గురించి ప్రస్తావించారు. కానీ, బయ్యారం ఉక్కు పరిశ్రమను పట్టించుకోలేదు. తెలంగాణ రాష్ట్రానికే తల మానికంగా నిలిచే బయ్యారం ఉక్కు పరిశ్రమను కేంద్రప్రభుత్వం చిన్నచూపు చూడడంపై తెలంగాణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర మున్సిపల్, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ సైతం ట్విట్టర్ ద్వారా ప్రధానమంత్రికి ప్రశ్నలు సంధించారు. ‘మా బయ్యారం ఉక్కు కర్మాగారం నిర్మించేదెప్పుడు ? మోదీజీ.. మీ మనసు కరిగేదెప్పుడు..? తెలంగాణ గోస తీరేదెప్పుడు..? గుండెల్లో గుజరాత్ పెట్టకొని తెలంగాణ గుండెల్లో గుణపాలా? ఉక్కు కర్మాగారం ఊపిరి తీశారు..?’ అంటూ కేంద్ర ప్రభుత్వం తీరుపై అసహనం వ్యక్తం చేశారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధానమంత్రి మోదీ నేడు మహబూబాబాద్‌లో పర్యటించనున్నారు. దీంతో మరోసారి బయ్యారం ఉక్కు పరిశ్రమ అంశం చర్చనీయంగా మారింది. బయ్యారం ఉక్కు పరిశ్రమ అంశాన్ని మోదీ ఈ సారైనా ప్రస్తావిస్తారా..? లేక దాటవేస్తారా..? అనే చర్చ జోరుగా సాగుతున్నది. ముఖ్యంగా యువత తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నది. ‘ఎప్పుడూ ఓట్ల ద్యాసే తప్ప.. మా బతుకులు పట్టవా?, ఉక్కు పరిశ్రమ హామీని నెరవేర్చకుండా ఏ మొహం పెట్టుకొని ఇక్కడికి వస్తున్నారంటూ’ ఆక్రోశం వెల్లగక్కుతున్నది.

### ఖనిజంలేని చోట ఉక్కు ఫ్యాక్టరీ ఎందుకు....?

అపారమైన ఇనుప ఖనిజ నిక్షేపాలున్న చోట ఫ్యాక్టరీ నిర్మించకుండా, ఖనిజం లేనిచోట నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుండడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలో 1,41,691 ఎకరాల్లో (5690 హెక్టార్లు) ఇనుప ఖనిజం ఉండగా, అందులో మహబూబాబాద్ జిల్లాలో 44 వేల హెక్టార్లలో, ఒక్క బయ్యారం మండలంలోని అటవీ ప్రాంతంలో 25,700 హెక్టార్లలో 3.40 లక్షల మెట్రిక్ టన్నులు, 60 నుంచి 70 శాతం నాణ్యత కలిగిన ఖనిజం నిక్షిప్తమై ఉందని అనేక సర్వేల్లో తేలింది. అయితే కేంద్ర ప్రభుత్వం మాత్రం బయ్యారంలో నాణ్యత కలిగిన ఉక్కు లేదని అబద్ధం చెబుతూ దాటవేస్తుండడంతో, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బైలడిల్లా గనులను బయ్యారానికి కేటాయించి పరిశ్రమ నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినా పట్టించుకోవడం లేదు. అసలు ఖనిజమే లేని ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌కు ఉక్కుఫ్యాక్టరీని తరలించాలని పూనుకొని తెలంగాణకు అన్యాయం చేస్తున్నది. ప్రధానికి అత్యంత ఆప్తుడైన అదానికి బైలడిల్లా గనులు కేటాయించి అక్కడే స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేసే విధంగా సన్నాహాలు చేస్తున్నది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఇనుప ఖనిజమున్న బైలడిల్లా ప్రాంతం బయ్యారానికి కేవలం 180 కిలో మీటర్ల దూరంలో ఉంది. ఇంత దగ్గరంలో ఉన్న ప్రాంతాన్ని వదిలి ఎక్కడో 1800 కిలో మీటర్ల దూరంలో ఉన్న గుజరాత్ రాష్ట్రానికి ఖనిజం తరలించేందుకు సన్నాహాలు చేయడంలో ఆంతర్యమేమిటని తెలంగాణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.